# కాంగ్రెస్ వీడి బీఆర్ఎస్‌లో చేరికలు

నారాయణఖేడ్, అక్టోబర్ 10 : నాగల్‌గిద్ద మండలం వల్లూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. అభివృద్ధిని కోరుకునే వారు బీఆర్ఎస్‌కు అండగా నిలువాలని పిలుపునిచ్చారు. కాగా బీఆర్ఎస్‌లో చేరిన నాగరాజు, ధన్‌రాజ్, సాయిలు, ధూలప్ప, జైపాల్, పండరి, సంగప్ప, మొగుల్‌గొండ ఎమ్మెల్యే కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు పండరియాదవ్, మండల అధ్యక్షుడు పండరి, నాయకులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నారాయణఖేడ్, అక్టోబర్ 10 : ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మంగళవారం బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన నారాయణఖేడ్ పట్టణానికి చెందిన విశ్వనాథం కుటుంబాన్ని, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు లతీఫ్ తల్లి మృతి చెందడంతో లతీఫ్‌ను కలిసి ఎమ్మెల్యే వారి మృతికి గల కారణాలను తెలుసుకుని వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. జూకల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తోట మల్లన్న, మనూరు మండలం తిమ్మాపూర్‌కు చెందిన శ్రీనివాస్, కారు ప్రమాదంలో గాయపడి దవాఖానలో చికిత్స పొందుతున్న చందాపూర్ గ్రామానికి చెందిన పలువురిని ఎమ్మెల్యే పరామర్శించారు.

### క్షతగాత్రులకు ఎమ్మెల్యే భరోసా

సిర్గాపూర్ మండలం గైరాన్ తండాకు చెందిన పలువురు నారాయణఖేడ్ నుంచి ఆటోలో తమ తండాకు వెళ్తున్న క్రమంలో ఆటో ఉజలంపాడ్ వద్ద బోల్తా పడటంతో వారిని ఏరియా దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హుటాహుటిన దవాఖానకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.



దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## దవాఖానను సందర్శించిన వైద్యాధికారి

కంగ్టి, అక్టోబర్ 10 : కంగ్టిలోని దవాఖానను మంగళవారం జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ సంతోశ్ సందర్శించారు. ఈ సందర్భంగా దవాఖానలోని ప్రసూతి గది, ఇన్‌పెషెంట్స్ వార్డు, ఔట్‌పెషెంట్ వార్డులను పరిశీలించారు. అక్కడ ఉన్న రోగులతో మాట్లాడి ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెలుపల పరిసరాలను పరిశీలించి, హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు ఏపుగా పెరగడంతో వైద్యులను అభినందించారు. అంతకుముందు రికార్డులను తనిఖీ చేశారు. డిప్యూటీ వైద్యాధికారి వెంట పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ నాగమణి, ఆయుశ్ వైద్యాధికారి డాక్టర్ నారాయణరావు, సిబ్బంది నారాయణరెడ్డి, చంద్రబాబు, లక్ష్మణ్, ఏఎన్ఎంలు ఉన్నారు.



కంగ్టి దవాఖానలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా డిప్యూటీ వైద్యాధికారి సంతోశ్

## ఎన్నికల నిబంధనలు పాటించాలి

న్యాల్‌కల్, అక్టోబర్ 10 : ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ఎన్నికల ప్రవరన నియమావళి కచ్చితంగా పాటించాలని మండల అభివృద్ధి అధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం న్యాల్‌కల్ ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల కోడ్ అమలు గురించి దిశ నిర్దేశం చేశారు. మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు తప్పక పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సజావుగా నిర్వహించేలా సహకరించాలన్నారు. 72గంటల్లో మండలంలోని గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్తులతో పాటు ప్రధాన చౌరస్తాలు, వీధుల్లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్‌లు, జెండాలు, ఫ్లెక్సీలు, ఫొటోలు తొలగించేలా చర్యలు తీసుకొవాలన్నారు. వాల్‌రైటింగ్‌లను తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



కార్యదర్శులకు ఎన్నికల కోడ్ గురించి వివరిస్తున్న ఎంపీడీవో

## జాగ్రత్తలను పాటించాలి

కోహీర్, అక్టోబర్10 : ఉద్యాన పంటలను సాగు చేస్తున్న రైతులందరూ జాగ్రత్తలను పాటించాలని జహీరాబాద్ డివిజన్ వ్యవసాయాధికారి భిక్షపతి కోరారు. మంగళవారం కోహీర్‌లోని రైతుల పొలాలను సందర్శించి ఉద్యాన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ భిక్షపతి మాట్లాడుతూ మిరప పంటపై తెగులు సోకిందన్నారు. మిరప పత్రాలపై నల్లతామర, ఈగ, తెల్లదోమ ఏర్పడిందని వివరించారు. ఎకరానికి 20పసుపు రంగు జిగురు అట్టలను అమర్చుకోవాలని సూచించారు. స్థానిక వ్యవసాయాధికారుల సూచనల మేరకు మందులను పిచికారీ చేయాలన్నారు. ఏడీఏ వెంట ఏవో నవీన్‌కుమార్, ఏఈవో ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి విరాళం

కోహీర్, అక్టోబర్ 10 : మండలంలోని రాజనెల్లిలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం పీచెర్యాగడి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ స్రవంతీఅరవింద్‌రెడ్డి మంగళవారం రూ. 25వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాజనెల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్యం, డబ్బు తరలించకుండా చర్యలు తీసుకోవాలి

### జహీరాబాద్ డీఎస్పీ రఘు

న్యాల్‌కల్, అక్టోబర్ 10 : ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలు చేసి, అక్రమంగా మద్యం, డబ్బులు ఇతర ప్రాంతాల నుంచి చెక్‌పోస్టు మార్గం గుండా తరలించకుండా చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ డీఎస్పీ రఘు ఆదేశించారు. మంగళవారం మండలంలోని హద్నూర్ సర్కిల్ కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో ప్రత్యేక పరిశీలిన బృందాలు తనిఖీ చేపట్టాలన్నారు. ముఖ్యంగా మండల సరిహద్దు ప్రాంతంలోని కర్ణాటక ప్రాంతం నుంచి తెలంగాణలోకి వచ్చే ప్రధాన రోడ్డు మార్గల్లో మద్యం, నగదు, ఇతర విలువైన వస్తువుల తరలింపు కాకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. హుస్సేల్లి, మల్గి శివారులోని ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద షిఫ్టుల పద్ధతిలో విధుల నిర్వహించి గట్టి నిఘాను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో సైతం మద్యం, నగదు, కానుకల పంపిణీపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రాజకీయ ర్యాలీలు, సభలపై నిఘా ఉంచాలన్నారు. వాటికి సంబంధించి పోలీసుల నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, లేని పక్షంలో చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేశ్, హద్నూర్ ఎస్ఐ రామానాయుడు, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలి

- మహిళలకు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర, అక్టోబర్ 10: మహిళలు మారుతున్న కాలానికి అనుగునంగా పలురకాల శిక్షణ పొంది స్వయం ఉపాధిలో రాణించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితాలక్ష్మారెడ్డి సూ చించారు. మంగళవారం హత్నూర మండలం దౌల్తాబాద్ సమీపంలోని ఫంక్షన్‌హాల్‌లో గత కొన్ని నెలలుగా కుట్టుమిషన్‌లో శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంట ఇంటికే పరిమితం కాకుండా దొరికిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలన్నారు. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పలురకాల శిక్షణ ఇవ్వడానికి ముందుకొస్తున్నాయని శిక్షణలు తీసుకొని స్వయం ఉపాధి పొందాలన్నారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారాఎన్నో రకాల రుణాలు అందజేస్తున్నదని దీంతో చిన్న వ్యాపారాలు మొదలుపెట్టి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. విద్యార్థినులు చదువులో రాణించి ఉద్యోగాలు సాధించేందుకు పోటీ పడాలన్నారు. తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ఉమెన్ హైదరాబాద్ అవెర్నెస్ ప్రోగ్రాం ఫర్ ఆడల్సేంట్‌గర్ల్స్, ఎన్‌ఫర్మెంట్ అండ్ హెల్త్ టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చామ న్నారు. కార్యక్రమంలో స్థానిక స ర్పంచ్ వెంకటేశం, ఎంపీటీసీ ఇందిరాసతీశ్, నాయకులు నర్సింహరెడ్డి, రాంచంద్రరెడ్డి, ఆశయ్య, వెంకట్ రెడ్డి, ఏఆర్ఎస్ స్వచ్ఛందసంస్థ కార్యదర్శి సునిత పాల్గొన్నారు.



కుట్టుమిషన్‌లో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

## సరిహద్దుల్లో చెక్‌పోస్టులు

కోహీర్, అక్టోబర్10: అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కర్ణాటక సరిహద్దు గ్రామాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని సిద్ధాపూర్ తండా, మనియార్‌పల్లి గ్రామాల సమీపంలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని వివరించారు. వాహనాల తనిఖీలను చేపట్టామన్నారు. వాహనాల తనిఖీ నిరంతరం కొనసాగుతున్నదని ప్రతిఒక్కరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలన్నారు. వాహనదారులందరూ ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.


### బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా! నా క్లయింట్ అయిన ఆర్. అభినవ్, తండ్రి భాస్కర్, వయస్సు: 25 సంవత్సరములు, వృత్తి : వ్యాపారం, R/o దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ గారి సూచనల మేరకు ఈ క్రింది బహిరంగ ప్రకటన చేయుచున్నాను.

నా క్లయింట్ ఈ క్రింది షెడ్యూల్‌లో చూపబడిన భూమిని దాని యజమాని అయిన రాథోడ్ రమాకాంత్, తండ్రి చందర్, R/o తుర్కవడగం, కంగ్టి మండలం, సంగారెడ్డి జిల్లా గారి నుండి సంగారెడ్డి జిల్లా, నిజాంపేట్ మండలం, రాంరెడ్డిపేట గ్రామ శివారులోని సర్వే నంబరు 45/2/2 యందు గల 1.16 ఎకరాల భూమిని కొనుగోలు చేసి విక్రయ అగ్రీమెంట్ వ్రాయించుకొని బయానా ఇచ్చి ఉన్నారు. ఇట్టి విక్రయంపై ఎవరికైనా ఏదైనా అభ్యంతరాలు ఉన్నట్టు అయితే ఈ క్రింద చిరునామాకు తగు ఆధారాలతో సంప్రదించగలరు. లేనిచో ఎలాంటి అభ్యంతరాలు లేవని భావించి అట్టి క్రింద చూపబడిన భూమిని రిజిస్టర్ చేసుకుంటారు.

సంగారెడ్డి జిల్లా, నిజాంపేట్ మండలం, రాంరెడ్డిపేట గ్రామం శివారులోని సర్వే నంబరు 45/2/2 యందు గల 1.16 ఎకరాల యొక్క భూమి హద్దులు: తూర్పు: హైవే రోడ్డు, పడమర: భూపాల్ రెడ్డి వ్యవసాయ భూమి, ఉత్తరం: చెవాన్ సాగర్ వ్యవసాయ భూమి, దక్షిణం: వెంకట్ వ్యవసాయ భూమి.

సం/- **రాపోలు భాస్కర్, ఎం.ఎ.ఎల్‌ఎల్‌బి,**
హైకోర్టు న్యాయవాది, ఇం.నం. 16-2-740/7,
రోడ్ నెం.1, కళ్యాణ్‌నగర్, గడ్డి అన్నారం,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్,
సెల్ నం. 9394642029, 9848498029



### యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

**వేలం కోసం బహిరంగ ప్రకటన**

**తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన**

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **21 అక్టోబర్ 2023**న మ. **12.30**గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

**రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:**

| క్ర.సం. | బ్రాంచ్ పేరు | వినియోగదారు పేరు | రుణ A/c నం. | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | జహీరాబాద్ | బరండిబి నాగేశ్వర్ | xxxxxxxxxxx1939 | 53142 | 25-ఆగస్ట్-23 | 15.300 | 14.300 |
| 2 | జహీరాబాద్ | గుండు సుధాకర్ | xxxxxxxxxxx4155 | 163759 | 27-జూన్-23 | 47.700 | 44.000 |
| 3 | సిద్దిపేట | తుముల చందు | xxxxxxxxxxx5221 | 122685 | 25-ఆగస్ట్-23 | 37.150 | 32.450 |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30** గం. మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

**అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**